క్లుప్తంగా

'దాసోజు'కు రాజన్న ప్రసాదం



వేములవాడ: ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన దాసోజు శ్రవణ్‌ను బుధవారం ఏఎంసీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి హైదరాబాద్‌లో కలిశారు. వేములవాడ రాజన్న ప్రసాదం అందించి ఆయనను సత్కరించి శుభాకాంక్షలు తెలిపినట్లు మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం



కల్యాణం జరిపిస్తున్న పండితులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లతిమ్మాపూర్ హనుమాన్ ఆలయంలో బుధవారం సీతారామచంద్రస్వామి కల్యాణ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఆలయ మొదటి వార్షికోత్సవంలో భాగంగా వేద పండితులు పవన్‌శర్మ, ఆంజనేయులు శర్మ, వాసుశర్మ ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణాన్ని జరిపించారు. ఉదయం ఆలయ ఆవరణలో హోమం కాల్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పురవీధుల గుండా స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రామగిరి పెద్ద కిషన్‌రావు, సభ్యులు కొండ నారాయణగౌడ్, రామగిరి కిషన్‌రావు, వెంకట్‌రావు, అందే సుభాష్, గట్ల అనిల్‌కుమార్, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



సమావేశమైన బీజేపీ నాయకులు

రుద్రంగి: ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం ద్వారా అందిస్తున్న కేంద్ర ప్రభుత్వ రుణాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి డా. చెన్నమనేని వికాస్‌రావు పేర్కొన్నారు. బుధవారం బీజేపీ నాయకులతో కలిసి మండలకేంద్రంలో చాయి బై చర్చ అర్ గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస్ రావు మాట్లాడారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తూనే స్వయం ఉపాధి కోసం ముద్ర రుణాలు పీఎంఈజీపీ ద్వారా అందజేస్తున్నారన్నారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులు



వేములవాడఅర్బన్: వేములవాడ నందికమాన్ వద్ద శ్రీ రాజరాజేశ్వర రెడ్డి సంక్షేమ సంఘం భవనంలో భారతీయ కిసాన్ ఉత్తర తెలంగాణ జిల్లాస్థాయి కార్యకర్తల శిక్షణ తరగతులు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ అఖిల భారతీయ అధ్యక్షుడు కొండల సాయిరెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 500 జిల్లాల్లో 85 లక్షల సభ్యత్వం కలిగి ఉన్నారన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు పన్యాల వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ అకాలవర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.40 వేలు చెల్లించాలన్నారు. ముదిగంటి శ్రీధర్‌రెడ్డి, రాము, జిల్లా అధ్యక్షుడు పులి లక్ష్మీపతిగౌడ్, ప్రియాంక తదితరులున్నారు.

భూమిపూజ



తంగళ్లపల్లి: జిల్లెల్ల గ్రామంలో రూ.12 లక్షలతో చేపట్టనున్న రెండు అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో నేరెళ్ల సింగిల్‌విండో అధ్యక్షుడు కోడూరి భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, ఏఎంసీ డైరెక్టర్ ఇట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హెచ్‌ఎం జోగనిపల్లి అనురాధ, నాయకులు మనోజ్, నర్సింహులు, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలి

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అనుపురం స్టేజీ వద్ద కరీంనగర్–సిరిసిల్ల ప్రధాన రహదారిపై మంగళవారం జరిగిన ప్రమాదంలో మృతిచెందిన బండారి శ్రీహరి కుటుంబ సభ్యులు బుధవారం ఆందోళన చేపట్టారు. వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్ అక్కడికి చేరుకొని బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



వేములవాడఅర్బన్: చెక్కులు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడఅర్బన్: పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పట్టణ, అర్బన్, రూరల్ మండలాలకు చెందిన రూ.82 లక్షల విలువైన 82 షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ... ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం అందిస్తుంటే బీజేపీ నాయకులు కేంద్రం ద్వారా ఇస్తున్నాం అని గొప్పలకు పోతున్నారన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు పిల్లి కనుకయ్య, చింతపల్లి శ్రీనివాసరావు, పండుగ ప్రదీప్, స్వామి తదితరులు ఉన్నారు.

గ్రంథాలయం పరిశీలన

వేములవాడ పట్టణంలోని గ్రంథాలయాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠకులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగాలకు సన్నద్ధమై ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించారు.

చందుర్తి: అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మండలకేంద్రంలోని రైతు వేదికలో 42 మందికి కల్యాణలక్ష్మీ, 30 మంది సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గంలో 4,700వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాని, గ్రామానికి 15 ఇళ్లు తగ్గకుండా మంజూరు చేస్తామన్నారు. తహసీల్దార్ శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు నాగం కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు బొజ్జ మల్లేశం, నాయకులు ముస్కు ముకుందరెడ్డి, గొట్టే ప్రభాకర్, దారం చంద్రం, పులి సత్తయ్య, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కోనరావుపేట: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలకేంద్రంలో 23 మందికి రూ.23లక్షల కల్యాణ లక్ష్మి చెక్కులు, సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఇందిరా మహిళా శక్తి కింద ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. నిమ్మపల్లిలో శ్రీ బీరప్ప స్వామి మహోత్సవంలో పాల్గొని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. తహసీల్దార్ వరలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీడీవో శంకర్‌రెడ్డి, డీటీ ప్రవీణ్‌కుమార్, ఏపీవో శ్రీనివాస్, కాంగ్రెస్ అధ్యక్షుడు ఫిరోజ్‌పాషా, అన్ని గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



బోయినపల్లిలో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సత్యం



కోనరావుపేట: మామిడిపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్, తదితరులు

బోయినపల్లి: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. బోయినపల్లి మార్కెట్ యార్డుతో పాటు మర్లపేట, విలాసాగర్ గ్రామాల్లో బుధవారం రాత్రి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషిచేస్తోందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కాలె నారాయణరెడ్డి, ఎంఏవో కే.ప్రణీత, డీసీఎమ్మెస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేశ్‌యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, మాజీ ఎంపీపీ వేణుగోపాల్, వీసీ నిమ్మ వినోద్‌రెడ్డి, భీంరెడ్డి మహేశ్‌రెడ్డి, జంగం అంజయ్య, సంబ లక్ష్మిరాజం, ఏనుగుల కనుకయ్య, మార్కెట్ కార్యదర్శి రమణ, ఏనుగుల అనిల్‌కుమార్, మోహన్, రమేశ్, ఏఎంసీ డైరెక్టర్లు, తదితరులు ఉన్నారు.

కోనరావుపేట: కోనరావుపేట మండలంలోని నాగారం, మామిడిపల్లి, కొండాపూర్, బావుసాయిపేట, గోవిందరావుపేట, గొల్లపల్లి, భుక్యారెడ్డితండా, మరిమడ్ల, అజ్మీరాతండా, నిమ్మపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు భాస్కరరావు, డైరెక్టర్లు నాగభూషణం, ప్రభాకర్‌రెడ్డి, ఏపీఎం రాకేష్, సీసీ రవి. శ్రీదేవి, వివో అధ్యక్షురాలు రమ, సింగిల్‌విండో డైరెక్టర్ గోపాడి జ్యోతి సురేందర్‌రావు, నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దని, కొనుగోలు కేంద్రంలోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఇల్లంతకుంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని తిప్పాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఐకేపీ ఏపీఎం కట్ట వాణిశ్రీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కే భాస్కర్ రెడ్డి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, డైరెక్టర్లు మచ్చరాజేశం, వీరేశం, సురేందర్ రెడ్డి, బెజ్జంకి తిరుపతి, భాస్కరరావు, సీఏ అన్నపూర్ణ, వీవోఏ మంజుల, రమ్య తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలంలోని బద్దెనపల్లిలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిరిసిల్ల ఏఎంసీ చైర్‌పర్సన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్, గుగ్గిళ్ల భరత్ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోషకాహారం తీసుకోవాలి



వేములవాడ రూరల్ : పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ఇల్లంతకుంట: గర్భిణులు బాలింతలు పోషకాహారం తీసుకోవాలని మండల అంగన్‌వాడీ సూపర్‌వైజర్ చంద్రకళ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, శీతల పానీయాలు తీసుకోవద్దన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ అరుణ, గొడుగు బాల లక్ష్మి, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండలంలోని నాగాయపల్లి, మర్రిపల్లి, పోచెట్టిపల్లి గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషన్ పక్వాడ్‌లో భాగంగా పోషకాహారం, మిల్లెట్ ఫుడ్‌పై అవగాహన కల్పించారు. టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు అరుణ, సరిత, విజయ్, తల్లులు, గర్భిణులు, తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్య అన్నారు. మండలంలోని మర్తనపేటలో నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం మాట్లాడుతూ గర్భిణులు, చిన్నారులు, బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో శంకర్‌రెడ్డి, సూపర్‌వైజర్ కనుకమ్మ మాజీ సర్పంచ్ వంశీకృష్ణరావు, తిరుపతి, ఏఎంసీ వైస్ చైర్మన్ తాళ్లపెల్లి ప్రభాకర్, డైరెక్టర్లు, అంగన్‌వాడీ టీచర్ సునీత తల్లులు, బాలింతలు, సీఏ సునీత పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని మార్కండేయ స్వామి దేవాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీవో ఉమారాణి, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు త్వరగా చేపట్టాలి



మాట్లాడుతున్న గోపాల్‌రావు

ముస్తాబాద్: ధాన్యం కొనుగోళ్లు త్వరగా చేపట్టాలని రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్‌రావు అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వేసవి దృష్ట్యా రైతులు ఇబ్బంది పడుతున్నారని, కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి అధికారులు చేతులు దులుపుకున్నారన్నారు. కేంద్రాల్లో ఎలాంటి వసతులు కల్పించకపోవడంతో ఇక్కట్లు ఎదుర్కొంటున్నారన్నారు. కేంద్రాల్లో ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లు, టెంట్లు ఏర్పాటు చేయాలని కోరారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందించాలన్నారు. సమావేశంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు సర్వర్, పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, చెవుల మల్లేశ్, సడిమెల ఎల్లం, స్వామి, సంతోష్‌రావు, మనోహర్, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

తంగళ్లపల్లి: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఫీల్డ్ అసిస్టెంట్స్ అండ్ అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ మండల నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీవో కె.లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎఫ్‌టీఈ ఇచ్చి పేస్కేల్ వర్తింపజేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఉద్యోగాలు కోల్పోయిన వారిని మళ్లీ విధుల్లోకి తీసుకోవాలన్నారు. కనీస వేతనం రూ.35 వేలు ఇవ్వాలని, హెల్త్‌కార్డులు, జీవిత బీమా కల్పించాలన్నారు. ఇక్కడ ఇన్‌చార్జి ఏపీవో రాజనర్సు, ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షుడు కొమ్మెట దేవయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి పసుల శేఖర్, ఆకునూరి శ్రీనివాస్, సాయిల పూర్ణచందర్, గాలిపెల్లి తిరుపతి, సిరిసిల్ల శ్రీనివాస్, బిజిగ బాలకిషన్, రెడ్డిమల్ల ఆంజనేయులు, కనకరాజు తదితరులు ఉన్నారు.

వీర్నపల్లి: మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని బుధవారం నిరసన తెలిపి ఇన్‌చార్జి ఎంపీడీవో వాజిద్‌కు, ఏపీవోకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు రాజు నాయక్ మాట్లాడారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని, పేస్కేల్, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నగరప్పు, దేవేందర్ ఉపాధ్యక్షుడు రాజు, ఎల్లయ్య, లోక నాయక్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎల్లారెడ్డిపేట: మండలంలోని ఎల్లారెడ్డిపేట, పోతిరెడ్డిపల్లి, నారాయణపూర్, దుమాల, రాచర్ల తిమ్మాపూర్ గ్రామాల్లో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెస్ ఏఈ పృథ్వీధర్ తెలిపారు. ఆయా గ్రామాల్లోని విద్యుత్ వైర్లకింద ఉన్న చెట్ల కొమ్మలను కొట్టివేయనుండగా ఉదయం 7.30 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ఇందుకు రైతులు వినియోగదారులు సహకరించాలని కోరారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత



ఇల్లంతకుంట: మండలంలోని అనంతగిరి, సిరికొండ, తెలుగువాని పల్లె, దాచారం, గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు,. ఆయా గ్రామాల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం నాయకులు ప్రతిజ్ఞ చేశారు. రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత మనందరి బాధ్యత అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కే భాస్కర్ రెడ్డి అన్నారు. కార్యక్రమాల్లో మండల ఇన్‌చార్జి సూరదేవరాజు, పసుల వెంకటి, గుడిసె ఐలయ్య, వి వెంకటరమణ రెడ్డి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ప్రసాద్ ,వీరేశం, రాజేశం, ఎలుక రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి ఏఎస్సై జిల్లా హెడ్‌క్వార్టర్‌కు అటాచ్

చందుర్తి: చందుర్తి ఏఎస్సై సతీశ్‌ను బుధవారం జిల్లా హెడ్‌క్వార్టర్‌కు అటాచ్ చేసినట్లు తెలిసింది. ఏడాది క్రితం ఇక్కడే హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న సమయంలోనే అనేక ఆరోపణలతో కోనరావుపేట ఠాణాకు బదిలీ అయ్యారు. తిరిగి ఏఎస్సై ప్రమోషన్‌పై చందుర్తికి వచ్చారు. కాగా ఈనెల 9న సిబ్బందితో కలిసి మధ్యాహ్నం విందు చేసుకుని విధులు నిర్వర్తించారన్న ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా చందుర్తిలోని ఓ భూవివాదంలో విచారణ పేరిట డబ్బులు వసూళ్ల కోసం వారి ఇంటికి వచ్చాడన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై చందుర్తి సీఐ వెంకటేశ్వర్లను వివరణ కోరగా.. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు అటాచ్ చేసిన మాట వాస్తవమేనన్నారు.

తండ్రిపై తనయుడి దాడి.. కేసు నమోదు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లికి చెందిన వేముల సత్తయ్యపై దాడిచేసిన తనయుడు వేముల రాజుపై బుధవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై రమాకాంత్ తెలిపిన వివరాల ప్రకారం... సత్తయ్య మూడేళ్ల క్రితం తన భూమిని విక్రయించగా రూ.18లక్షలు వచ్చాయి. అందులో రూ.12 లక్షలు రాజుకు ఇచ్చాడు. మిగతా డబ్బులు తన వద్ద ఉంచుకోగా, ఆ డబ్బులు తిరిగి తనకు ఇవ్వాలని తండ్రితో గొడవపడ్డాడు. సత్తయ్య నిరాకరించడంతో రాజు బండరాయితో దాడిచేశాడు. దీంతో సత్తయ్య తలకు తీవ్ర గాయాలుకాగా సిరిసిల్ల ఏరియాసుపత్రికి తరలించి రాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

కారు ఢీకొని యువకుడికి గాయాలు



గాయపడిన సాయికుమార్

తంగళ్లపల్లి: మండల కేంద్రంలోని మండెపల్లి చౌరస్తాలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దొంతుల సాయికుమార్(27) అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. సిరిసిల్ల వైపునుంచి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సాయికుమార్‌ను మండెపల్లి నుంచి వస్తున్న కారు అతివేగంతో ఢీకొంది. తీవ్ర గాయాలుకాగా స్థానికులు అంబులెన్స్‌లో సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లు



ఎల్లారెడ్డిపేట : సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి అఫ్జల్ బేగం



గంభీరావుపేట: మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి రాఘవేందర్

- జిల్లా వ్యవసాయాధికారి అఫ్జల్ బేగం

ఎల్లారెడ్డిపేట: జిల్లాలో పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించనున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి, మండల ప్రత్యేకాధికారి అఫ్జల్ బేగం పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండల పరిషత్‌లో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులతో బుధవారం సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకునే వారికి గ్రామాల్లో కార్యదర్శులు అవగాహన కల్పించాలన్నారు. తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో సత్తయ్య, ఎంపీవో జోగం రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామాల ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

బోయినపల్లి: మండలంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని ఎంపీడీవో భీమ జయశీల పేర్కొన్నారు. మండలకేంద్రంలో ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీలతో రివ్యూ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కాలె నారాయణరెడ్డి, ఎంపీవో శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులతో మండల ప్రత్యేకాధికారి రాఘవేందర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీవో రాజేశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

తంగళ్లపల్లి : అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు అందజేయాలని జిల్లా పంచాయతీ అధికారి, మండల స్పెషల్ అధికారి మహమ్మద్ షరీఫుద్దీన్ తెలిపారు. స్థానిక మండల పరిషత్‌లో నిర్వహించిన మండలస్థాయి సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ఎంపీడీవో కె.లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రవీణ్ జే టోని తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా చేపట్టాలని ఎంపీడీవో బీరయ్య అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించి ఎంపిక చే యాలన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి, తహసీల్దార్ ఎమ్‌ఏ ఫరూక్, ఎంపీడీవో శశికళ, వ్యవసాయ అధికారి సురేశ్‌రెడ్డి వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతల కయ్యం..

- ఆలయ కమిటీల నియామకంతో బహిర్గతం
- తూతూ మంత్రంగా ప్రమాణ స్వీకారం
- వార్డుల్లో సైతం గొడవకు దిగుతున్న నాయకులు



విశ్వనాథ ఆలయ నూతన పాలకవర్గం

సిరిసిల్ల టౌన్ : ఆలయాల కమిటీల ప్రమాణ స్వీకారోత్సవాలు కాంగ్రెస్ నేతల కయ్యాల వేదికలుగా మారాయి. పట్టణంలోని శ్రీ విశ్వనాథస్వామి, శివసాయిబాబా ఆలయాల నూతన కార్యవర్గాలు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి మారుతిరావు కొత్త పాలకవర్గాలతో ప్రమాణ స్వీకారం చేయించారు. విశ్వనాథ ఆలయం అధ్యక్షుడిగా చేపూరి జనార్దన్, డైరెక్టర్లుగా మాణిక్‌రావు లక్ష్మీనారాయణ, ఇరుకుల్ల నాగరాణి, సిరిగిరి వనిత, వొల్లాల వెంకటేశ్వర్లు, కోడం శ్రీదేవి ప్రమాణ స్వీకారం చేశారు. శివసాయిబాబా ఆలయం చైర్మన్ మేతర్తి నారాయణ, డైరెక్టర్లుగా టేకు ఉపేందర్, కోడం అంబదాసు, పోకల విమల, గాజుల సాగర్, అడ్డగట్ల శంకర్ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఏఎంసీ చైర్మన్ వెల్ముల స్వరూపరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు బాలరాజు, ఆలయ ఏఈవోలు రవీందర్, లక్ష్మణ్ తదితరులున్నారు.

వాగ్వాదం, దూషణలు

శివసాయిబాబా ఆలయంలో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో ఏఎంసీ చైర్మన్ వెల్ముల స్వరూప రెడ్డి భర్త తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్ మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం నెలకొంది. ఒకరికొకరు వ్యక్తిగత ఆరోపణలు, దూషణలకు దిగినట్లు చర్చ సాగుతోంది. సాయిబాబా ఆలయం ప్రాంగణంలో కాంగ్రెస్ నేతల సమావేశం ఉందన్న పిలుపుతో రాగా ఇక్కడ ప్రమాణ స్వీకారం చేయిస్తున్నారని తిరుపతిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయాల కమిటీల నియామకం విషయం గోప్యం ఎందుకు ఉంచారని, బహిరంగంగా కార్యకర్తలు ముందు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. పైగా కమిటీల్లో నియమితులైన పలువురు పార్టీకి దూరంగా ఉండేవారని ఆయన ఆరోపించారు. ఈ విషయమై ప్రకాశ్‌తో ఆయనకు వాగ్వాదం జరగగా పార్టీ నేతల్లో ఆందోళన నెలకొంది. అన్నీ పార్టీ అధిష్టానం(పెద్దల) సూచనమేరకే జరిగాయని చొప్పదండి ప్రకాశ్ చెప్పుకొచ్చారు. ఇక విశ్వనాథ ఆలయంలో చైర్మన్ పదవి ఎవరికి ఇచ్చారో ముందస్తు సమాచారం లేదు. దీంతో చైర్మన్ పదవికి ఓ మహిళ డైరెక్టర్ పేరును ప్రస్తావించగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్ కలుగచేసుకుని చేపూరి జనార్దన్ పేరును ప్రకటించారు. దీంతో కమిటీ సభ్యులు ఇది ముందే చెప్పాలి కదా అంటూ విమర్శించడం విశేషం.

జైంభీమ్, జైబాపూ, జై సంవిధాన్‌లోనూ..

పార్టీ చేపడుతున్న జైం భీమ్, జై బాపూ, జై సంవిధాన్ కార్యక్రమంలో సైతం వాగ్వాదాలు చోటు చేసుకున్నాయి. బుధవారం పద్మనగర్‌లో పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా జెండావిష్కరణ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కుడిక్యాల రవికుమార్, వార్డు అధ్యక్షుడు శ్రీనివాస్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఇద్దరు వేర్వేరు చోట్లలో జెండా విష్కరణ కార్యక్రమాలు చేపట్టగా కార్యకర్తలు అయోమయంలో పడిపోయారు. కాంగ్రెస్ నేతల మధ్య వరుసగా తగాదాలు జరగడం పట్టణంలో హాట్ టాపిక్‌గా మారింది.

జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణానికి కృషి

- ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి



నూతన కార్యవర్గంతో ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

సిరిసిల్లటౌన్: జర్నలిస్టులకు ప్రభుత్వం తరఫున ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌ను ఆయన సందర్శించారు. ఇటీవలే కొత్తగా కొలువుదీరిన నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలపగా వారు జర్నలిస్టుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. జిల్లాలో నివేశన స్థలాలు పొందిన వారికి ఇళ్ల నిర్మాణం చేయించేలా, స్థలాలు లేని వారికి ప్రభుత్వం తరఫున ప్లాట్లు ఇప్పిస్తామన్నారు. ఆయనను ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంత్‌కుమార్ సన్మానించారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆడెపు మహేందర్, ఉపాధ్యక్షుడు బొడ్డు పరుశురాం, కోశాధికారి వంకాయల శ్రీకాంత్, ఈసీమెంబర్లు చొటపెల్లి వెంకటేశం, ప్రయాకర్‌రావు వేణుకుమార్, జంగిలి రాజు, బుస్స రాంనాథం, ముంద్రాయి శ్రీనివాస్, దుమాల రాము, సీనియర్ జర్నలిస్టులు రాచ లక్ష్మణ్, పర్కాల ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజన్న సన్నిధిలో ప్రెస్ అకాడమీ చైర్మన్..

వేములవాడ: వేములవాడ రాజరాజేశ్వర స్వామిని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఐజేయూ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు విరాహత్ అలీ బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో వినోద్‌రెడ్డి, అర్చకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం వేదొక్త ఆశీర్వచనం చేశారు. జర్నలిస్ట్ సంఘాల నాయకులు, జర్నలిస్టులు, తదితరులున్నారు.

రైతులు సమస్యలు పరిష్కరించుకోవాలి



ఎల్లారెడ్డిపేట: భూ భారతిని రైతులు సద్వినియోగం చేసుకుని భూమి సమస్యలు పరిష్కరించుకోవాలని జిల్లా సాంస్కృతిక సారథి అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ అన్నారు. మండలంలోని రాచర్ల బొప్పాపూర్‌లో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై బుధవారం కళా ప్రదర్శన నిర్వహించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కళాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.